



# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 19-12-2023 సంపుటి : 06 సంచిక : 97 పేజీలు : 8 వెల : రూ 3-00

# ఇకపై వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద రూ.25 లక్షల వరకూ ఉచిత వైద్యం..




## ఈరోజు నుండి కొత్త కార్డులు పంపిణీ : సీఎం వైయస్ జగన్

డిసెంబర్ 18)ఆంధ్రప్రదేశ్ వైద్యరంగానికి సంబంధించి సీఎం జగన్ కీలకనిర్ణయం తీసుకున్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా 25 లక్షల వరకూ ఉచితవైద్యం అందించే కార్యక్రమానికి సీఎం శ్రీకారం చుడుతు న్నారు. అధికారంలోకి వచ్చిన నాటినుంచి విద్య-వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఆసుపత్రుల్లో నాడు-నేడు ద్వారా గతంలో అభివృద్ధికి నోచుకోని ఆసుపత్రుల రూపురేఖలు మార్చేసారు. ఒక్క ఆసుపత్రి భవనాలే కాదు.. వైద్యులు, పనిచేసే సిబ్బంది, వారిసమయపాలనఇలాఅన్నివిషయాల్లోకూడాకీలక సంస్కరణలు తీసుకొ చ్చారు. ఆసుపత్రుల్లో అన్ని రకాల వైద్యపరీక్షలు నిర్వహించడం, వేలాది రూపాయిలు ఖర్చయ్యే స్కానింగ్‌ల కోసం బయటికి వెళ్లకుండా ఉండేలా అందుబాటులోకి తీసుకొచ్చారు. సుమారు 50 వేల మంది వైద్య సిబ్బందిని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్తగా నియమించారు. స్పెషలిస్ట్ వైద్యులను అందుబాటులోకి తెచ్చారు. గ్రామాల్లో సైతం రాత్రివేళల్లో కూడా వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మధ్యాహ్న సమయంలో కూడా వైద్యులు అందుబాటులో ఉండేలా మార్పులు తెచ్చారు. దీంతో పేదవాడికి సైతం నాణ్యమైన వైద్యం అందుతుంది. ఇక జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఇంటింటికీ వైద్య సిబ్బంది వెళ్లి ఆయా కుటుంబాల్లోని వారి ఆరోగ్యపరిస్థితి తెలుసుకోవడం, అవసరమైన వారికి ఇంటివద్దనే వైద్య పరీక్షలు చేయడం, ఆసుపత్రిలో చికిత్స అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా చికిత్స అందించేలా ఏర్పాట్లు చేసారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంతో జనవరి ఒకటో తేదీ నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కూడా ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు ఆరోగ్యశ్రీ పథకంలో కీలక నిర్ణయం తీసుకున్నారు సీఎం. ఇకపై ఆరోగ్యశ్రీ ద్వారా 25 లక్షల వరకూ ఉచితవైద్యం అందించే కార్యక్రమానికి సీఎం శ్రీకారం చుడుతున్నారు.సీఎం జగన్ చేతుల మీదుగా ఆరోగ్య శ్రీ పరిధి విస్తరణ కార్యక్రమంరాష్ట్ర చరిత్రలో చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు ముఖ్యమంత్రి జగన్. ఎవరికి ఎలాంటి వైద్యం అవసరమైనా ఆరోగ్యశ్రీ కార్డు ఉంటే 25 లక్షల వరకూ చికిత్స ఉచితంగా లభించనుంది. అంతేకాదు ఆరోగ్యశ్రీలో చికిత్స చేయించుకున్న వారికి మళ్లీ డాక్టర్ దగ్గరకు వెళ్లి చెకప్ చేయించుకునేందుకు రవాణాఛార్జీల కింద రూ.300 చెల్లించాలని సీఎం జగన్ ఇప్పటికే అధికారులను ఆదేశించారు. వైయస్సార్ ఆరోగ్యశ్రీకిందఉచితంగావైద్యం పొందడం ఎలా? అన్నదానిపై ఇప్పటికే ప్రత్యేక వీడియోలను రూపొందించారు అధికారులు. ఈ కార్యక్రమంతో పాటు కొత్తగా ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని కూడా సీఎం ప్రారంభించనున్నారు. రాష్ట్రంలోని సుమారు కోటీ 60 లక్షల కుటుంబాల్లో అర్హులైన లబ్దిదారుల కుటుంబాలకు కొత్త కార్డులు జారీ చేయనున్నారు.

# ఏపీ ఉద్యోగుల చూపు ఏపీ కాంగ్రెస్ వైపేనా..?

## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఏపీ ఉద్యోగ సంఘాలు మదన పల్లిలో పాలాభిషేకంతో ఏపీలో కాంగ్రెస్ బోణీ కొడుతుందా..?

నెల్లూరు, విభజనతో- జగన్ తిరుగుబాటుతో మరుగున గత పదేళ్లుగా పడిన కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ సీఎం రే వంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయంతో మళ్లీ ఆంధ్ర ప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ పుంజుకుంటుందనే సంకేతాలు ఉన్నాయని ఉద్యోగులు స్పష్టం చేస్తున్నారు.ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు సీపీఎస్ రద్దు చేసి ఒపిఎస్ ఇస్తామని ప్రకటించగానే ఏపీలోని ఉద్యోగ.సంఘాల నాయకులు ఏకంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం చూస్తుంటే అటు అధికార వైసీపీ ఇటు టీడీపీ- జనసేన పార్టీల నమ్ముకునే కన్నా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తే ఏపీలోని ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ అమల్లోకి వచ్చే అవకాశం వుందని ఏపీ ఉద్యోగులు చెప్పకనే చెబుతున్నారు.దీనికి తోడు వైసీపి ఎమ్మెల్యే టిక్కట్లు దక్కని వారు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు వైఎస్ షర్మిళతో టచ్ లో వున్నారనే ప్రచారంకు తోడుగా తెలంగాణ,కర్ణాటక ఎన్నికలు అందించిన విజయంతో కాంగ్రెస్ పార్టీ ఆంధ్ర ప్రదేశ్ పై ఫోకస్ పెట్టి ఎపికి ప్రత్యేక హోదా,ఆమరావతి రాజధాని చేస్తామని రాహుల్ గాంధీ,విశాఖ



ఆంధ్రుల హక్కు నినాదంతో ప్రియాంక వాధ్రాలు త్వరలో పర్యటిస్తారన్న ప్రచారంతో ఏపీలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకు రావొచ్చు అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.అందుకు తగ్గట్టుగా దివంగత ముఖ్య మంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి తనయ,సీఎం జగన్ మోహన్ రెడ్డి సోదరి వైఎస్ షర్మిళ కు ఏపీ కాంగ్రెస్ పగ్గాలు ఇస్తారనే ప్రచారం వెరసి ఏపీ ఉద్యోగ సంఘాలు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం చూస్తుంటే ఖచ్చితంగా ఏపీలో కాంగ్రెస్ పార్టీ బోణీ కొట్టే అవకాశం వుందన్న సంకేతాలు వస్తున్నాయనడంలో సందేహం లేదు.మరి మరో మూడు మాసాల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వస్తుందో వేచి చూడాల్సిందే.

# ఆంధ్ర రాష్ట్ర ప్రజల జీవితాలతో ఆడుకుంటున్న వైసీపీ ప్రభుత్వం....



## ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి ఘాటు వ్యాఖ్యలు. ఏ.పి.అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఎంతగానో సహకరించిందని చెప్పిన చిన్నమ్మ...

ఏలూరు( విభారె) :నాలుగున్నర సంవత్సరాల క్రితం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పడిన వైకాపా ప్రభుత్వానికి కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ నాయ కత్వం లోని బిజెపి ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందించడం వల్లే ఆంధ్ర రాష్ట్రంలో జాతీయ రహదారులు, కేంద్ర ప్రభుత్వ సంస్థల ఏర్పాటు, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం, ఇతర అభివృద్ధి పనులు నేడు ప్రగతి పథంలో ముందుకు సాగుతున్నాయని ఏ.పి.బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, కేంద్ర మాజీ మంత్రి దగ్గుబాటి. పురంధేశ్వరి అన్నారు .రాష్ట్ర వ్యాప్త పర్యటన ద్వారా తొమ్మి దిన్నరేళ్లలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధిని ప్రజలకు సవివరంగా తెలియజేస్తూ, ఉన్నామని ఆమె తెలిపారు. రాష్ట్ర వ్యాప్త పర్యటనలో భాగంగా ఆమె పశ్చిమ గోదావరి జిల్లా కేంద్రమైన ఏలూరు నగరంలో మీడియాతో మాట్లాడారు. గోదావరి నదీ పరివాహక ప్రాంతంలో ఉన్న పశ్చిమ గోదావరి జిల్లా వాసుల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని 216 నెంబరు జాతీయ రహదారినీ రూ. 316 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. అదే విధంగా జిల్లాలో 75 కోట్లతో పలు రైల్వేస్టేషన్ల అభివృద్ధి చేశామని, కోటిపల్లి- నర్సాపురం రైల్వే లైన్ పనులకు 75 శాతం కేంద్ర ప్రభుత్వం నిధులు ఇచ్చిందనీ ఆమె వివరించారు.సదరు పనుల కోసం ఏపీ ప్రభుత్వ వాటా 25 శాతం నిధులు ఇప్పటికీ విడుదల కాకపోవడం శోచనీయమని ఆమె పేర్కొన్నారు. రూ.330 కోట్ల రూపాయల కేంద్ర ప్రభుత్వ నిధులతో నర్సాపురం మండలం సరిపల్లి గ్రామంలో ఆక్వా పార్కును ఎ ఏర్పాటు చేయడం జరిగిందని పురంధేశ్వరి విలేఖరులకు తెలిపారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకు లక్షా 5 వేల ఇళ్లను కేంద్రం మంజూరు చేస్తే నేటి వరకు ఎన్ని ఇళ్లు నిర్మించారో కూడా జగన్ ప్రభుత్వం సమాధానం చెప్పక పోవడం పట్ల ఆమె విస్మయాన్ని వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వం రూ.170 కోట్ల రూపాయల మేరకు టిడ్కో గృహాలను తాకట్టు పెట్టి, తమకు ఏమీ తెలియనట్లుగా పేదలైన్ టిడ్కో గృహాల యజమానులకు నోటీసులు ఇవ్వడం దారుణమని పురంధేశ్వరి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలు, అక్రమాలపై ప్రశ్నిస్తే, ప్రశ్నించిన వారిపై అక్రమంగా కేసులు పెడుతున్నారని పురంధేశ్వరి ఆందోళన వ్యక్తం చేశారు.

# కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ

## జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 18పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తూ జిల్లాలో కొత్త ఫీచర్లతో కూడిన నూతన ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టామని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి డా.వైఎస్సార్ ఆరోగ్య శ్రీ కింద రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం అందించడాన్ని, ప్రతి ఇంటికి వెళ్లి ఆరోగ్యశ్రీపై మరింత అవగాహన కల్పిస్తూ కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీని ప్రారంభించే కార్యక్రమాన్ని వర్చువల్ద్వారా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు హాబీబుల్లా, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, బనగానపల్లె శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి, జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళరెడ్డి,డిఎంహెచ్ఓ డా.వెంకటరమణ, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డా. రూపేంద్రనాథ్ రెడ్డి, డిసిహెచ్ఎస్ డా.జఫ్రూళ్ళ, ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వరప్రసాద్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, లబ్ధిదారులు, తదితరులు వీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ జిల్లాలో పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తూ డా.వైఎస్సార్ ఆరోగ్య శ్రీ కింద రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం అందించే నూతన ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీకి శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్లి ఆరోగ్యశ్రీపై మరింత అవగాహన కల్పిస్తూ కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీని చేపట్టామన్నారు. ఆరోగ్యశ్రీ యాప్ ను ప్రతి ఒక్కరి సెల్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేయించి రిజిస్ట్రేషన్ చేసుకునేలా



చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. పేద ప్రజలు ఉచితంగా వైద్యం ఎలా చేయించుకోవాలి, ఎక్కడకు వెళ్లాలి, ఆరోగ్యశ్రీ సేవలు ఎలా పొందాలి, ఎవరిని అడగాలి అనే సందేహాలన్నింటికి వివరంగా ప్రతి ఇంటిలోనూ వివరించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు.మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు హాబీబుల్లా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్యానర్సర్ వంటి వ్యాధులకు ఎలాంటి పరిమితులు లేకుండాఎంత ఖర్చయినా పూర్తి ఉచితంగా చికిత్స అందిస్తోందన్నారు. వీటిపై ప్రభుత్వం ఇప్పటివరకు రూ.1,897 కోటు వ్యయం చేసిందన్నారు.ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఆరోగ్యశ్రీలో చికిత్స తీసుకున్న రోగి పూర్తిగా కోలుకునే వరకు ఆరోగ్య ఆసరా కింద నెలకు రూ.5,000 చొప్పున ప్రభుత్వం అందిస్తోందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలోపోస్టులుఖాళీగాఉండకుండవైద్యసిబ్బందిని నియమించిందన్నారు. ఆరోగ్యశ్రీ కింద నెట్‌వర్క్ ఆసుపత్రుల సంఖ్యను గణనీయంగా పెంచిందన్నారు. వైద్యం ఖర్చు రూ.1000 దాటిన చికిత్సల వైద్య ప్రక్రియలు ఆరోగ్యశ్రీ పరిధిలోకి చేరుస్తూ.. చికిత్సల సంఖ్య 3,257 కి పెంచడం జరిగిందన్నారు.అనంతరం అతిధులు లబ్ధిదారులకు కొత్త ఫీచర్లతో కూడిన నూతన ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు.

# బహుముఖ ప్రతిభతోనే పోటీ ప్రపంచంలో రాణింపు

## సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి





విజయవాడ ( విభారె) వేదికగా 26వ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ మీట్ ప్రారం భం 18 క్రీడాంశాలలో పోటీ పడు తున్న విధ్యార్థులువిజయవాడ డిసెంబర్ 18 (ఆంధ్రరేఖ ప్రతినిధి) ప్రస్తుత పోటీ ప్రపంచంలో బహు ముఖ ప్రతిభను కనబరిచినప్పుడే ఆశించిన లక్ష్యాలను సాధించగలు గుతామని సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి అన్నారు. కేవలం విద్యకే పరిమితం కాకుండా క్రీడావిభాగంలో సైతం విద్యార్థులు తమదైన ప్రతిభను చూపాలన్నారు. విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం 26వ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ను కమిషనర్ ప్రారంభించారు. అతిధ్య జట్టు నుండి క్రీడా జ్యోతిని స్వీకరించిన నాగరాణి శాంతి కపోతాలను ఎగురవేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ పాలిటెక్నిక్ లలో క్రీడా సౌకర్యాల పెంపుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. క్రీడలతో విద్యార్థులు మానసిక వత్తిడిని అధికమించి మరింతగా విద్యపై దృష్టి నిలపగలుగుతారని చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. ఈ క్రీడా పోటీలలోకృష్ణా రీజియన్ కు చెందిన 19 పాలిటెక్నిక్ కళాశాలలకు చెందిన 508 మంది క్రీడాకారులు తమసత్తాచాటేందుకుపోటీ పడుతు న్నారు.మొత్తం 18 రకాల క్రీడాంశాలలో ఈ పోటీలు జరుగుతున్నాయి.ఈ కార్యక్రమంలో సాంకేతిక విద్య, శిక్షణా మండలి కార్యదర్శి కెవి రమణ బాబు పంయిక్త కార్యదర్శి జానకిరామయ్య ప్రాంతీయ సంయిక్త సంచాలకులు జెఎస్ఎన్ మూర్తి ఉప సంచాలకులు కె విజయభాస్కర్ ఎంఎవి రామకృష్ణ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.విజయసారధి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల అడుగులు...

## డిసెంబర్ 22, 23 తేదీల్లో కీలక సమావేశాలు

విజయవాడ, డిసెంబర్ 18, ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు మొదలు పెడుతోంది.. వచ్చే ఏడాది మార్చి లేదా ఏప్రిల్ లో ఎన్నికలు జరగాల్సి ఉంది. దీనికోసం ఏర్పాట్లను ప్రారంభించనుంది. 2019లో ఏపీ అసెంబ్లీతో పాటు లోక్ సభకు ఎన్నికలు జరిగాయి. వచ్చే ఏడాది జూన్ 10వ తేదీ లోపు ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుంది. దీంట్లో భాగంగా ఎన్నికల ఏర్పాట్లు, ఓటర్ల జాబితాలు, పోలింగ్ స్టేషన్లు, సిబ్బంది వంటి అంశాలపై చర్చించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధులు రాష్ట్రానికి రానున్నారు. ఇప్పటికే ఓటర్ల జాబితాలో అవకతవకలు, నకిలీ ఓట్లు, డబుల్ ఎంట్రీ ఓట్ల పై తీవ్ర గందరగోళం నెలకొంది. అధికార వైఎస్సార్ కాంగ్రెస్‌తో పాటు ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ కూడా రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి మీనాకు ఫిర్యాదులు చేసాయి. అక్కడితో ఆగలేదు కదా ఢిల్లీలో కేంద్ర ఎన్నికల కమిషన్ కు సైతం వైసీపీ, టీడీపీ, బీజేపీ లు ఫిర్యాదు చేసాయి. తమ పార్టీ సానుభూతిపరుల ఓట్లు తొలగించేస్తున్నారనేది ప్రధాన పార్టీల ఆరోపణ.. ఫారం ? 7 ద్వారా భారీగా ఓట్ల తొలగింపునకు పాల్పడుతున్నారనే ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఒకవైపు ఓటర్ల జాబితా పై ఇప్పటికే వచ్చిన అభ్యంతరాలపై అధికారులు పరిశీలన చేస్తున్నారు..ఈ నెల 26 వ తేదీ వరకూ ఓటర్ జాబితా పరిశీలన జరగనుంది. ఆ తర్వాత జనవరి ఐదో తేదీన ఫైనల్ ఎస్ఎస్ఆర్ ను విడుదల చేయనుంది ఎన్నికల కమిషన్.. ఈ ప్రక్రియ ఒకవైపు జరుగుతుండగానే సీఈసీ అధికారులు బృందం రాష్ట్రానికి వస్తుండటంతో ఎన్నికల హడావుడి ప్రారంభం కానుంది.. ఏపీలో అసెంబ్లీ తో పాటు లోక్ సభ ఎన్నికలు కూడా జరగనున్నాయి. దీంతో ఈసీ పక్కాగా ఏర్పాట్లు చేసేందుకు సిద్ధమవుతోంది.రాష్ట్రంలో ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధుల బృందం రాష్ట్రానికి రానుంది. ఈ నెల 21 వ తేదీన సాయంత్రం విజయవాడకు చేరుకోనుంది. ఈ నెల 23 వ తేదీన 26 జిల్లాల కలెక్టర్లు,ఎస్పీలు, ఇతర ముఖ్య అధికారులతో సమావేశం కానున్నారు. ఆయా జిల్లాల వారీగా ఓటర్ల జాబితాలు, ఎన్నికలకు సంబంధించి అవసరమైన ఇతర అన్ని ఏర్పాట్లు, సున్నితమైన ప్రాంతాలు.. ఇలా అన్ని విషయాలపై అధికారుల నుంచి సమాచారం తీసుకున్నారు. మొదటి రోజు అన్ని జిల్లాలకు సంబందించిన సమీక్షలు పూర్తి కాకుంటే ఈ నెల 23 వ తేదీ కూడా మిగిలిన జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సమావేశం కానున్నారు. ఇక జిల్లాల అధికారులతో సమావేశం ముగిసిన తర్వాత ఈ నెల 23 వ తేదీ మద్యాహ్నం సచివాలయం లో ఎన్నికలకు సంబంధించిన శాఖల అధికారులతో సమావేశమవుతారు. రెండు రోజుల పర్యటనలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి తీసుకోవాల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేయనున్నారు..ఇదే సమావేశంలో ఓటర్ జాబితా పైనా అధికారులకు పలు సూచనలు చేసే అవకాశం ఉంది?కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధులు రాష్ట్రానికి వస్తుండటంతో రాష్ట్ర ఎన్నికల అధికారులు కూడా అన్ని వివరాలు సిద్ధం చేస్తున్నారు.మొత్తంగా ఈసీ పర్యటనతో ఎన్నికల ప్రక్రియకు మొదటి అడుగు పడనుంది.సాధారణ ఎన్నికల షెడ్యూల్ 20 రోజులు ముందుగానే రావచ్చని సీఎం జగన్ చేసిన ప్రకటన తో ఇప్పటికే రాజకీయంగా వాతావరణం హీటెక్కింది.. ఇక ఈసీ టీమ్ కూడా రాష్ట్రానికి వస్తుండటంతో అందరిలో ఉత్కంఠ మొదలైంది.. ఎన్నికల షెడ్యూల్ కి సంబంధించి కేంద్ర ఎన్నికల ప్రతినిధుల బృందం నుంచి ఏవైనా సంకేతాలు వస్తాయా అనే ఉత్కంఠ మొదలైంది.మొత్తనికి వచ్చే వారం నుంచి ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికల హీట్ పెరగనుంది.

# రాజధాని మార్పు లేనట్టే..

విశాఖపట్టణం, డిసెంబర్ 18 ఏపీ సీఎం, వైఎస్ఆర్‌సీపీ అధినేత జగన్ రాజకీయ వ్యూహాల్లో రాజధాని ఇష్యూ అత్యంత కీలకం. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే మూడు ప్రాంతాల్లో మూడు రాజధానులు అని .. వికేంద్రీకరణ అని రాజకీయం ప్రారంభించారు. నాలుగున్నరేళ్లు గడిచే సరికి ఆయన ఏ ఒక్క ప్రాంతానికీ వెళ్లలేకపోయారు. ఉన్న చోట నుంచి కదల్లేకపోయారు. విశాఖకు వెళ్లేందుకు ఎన్నో సార్లు ముహూర్తం ఖరారు చేసుకున్నా చివరికి ఆటంకాలు తప్పడం లేదు. డిసెంబర్ నుంచి విశాఖలో కాపురం పెడతానని చాలా సార్లు చెప్పారు. కానీ ఇప్పుడు ఆ అవకాశాలు కూడా కనిపించం లేదు. ఓ వైపు రాజధాని పిటిషన్లు సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉంటే.. మరో వైపు ఆఫీసుల తరలింపుపై హైకోర్టులో కేసులు పడ్డాయి. అంతకు మించి క్యాంప్ ఆఫీస్ కోసం నిర్మించిన రుషికొండ ఇల్లు కూడా కోర్టు కేసుల్లో ఇరుక్కుంది. జగన్ రెడ్డి చేస్తున్న రాజధాని రాజకీయంలో ప్రతీ సారి ఎదురుదెబ్బలు తింటున్నారు. ముహుర్తాలు ఖరారు చేయడం ఆ సమయానికి వెళ్లలేకపోవడం అనేది కామన్‌గా మారిపోయింది. మూడు రాజధానుల ప్రకటన చేసిన తర్వాత నాలుగైదు నెలల్లోనే విశాఖ వెళ్లడానికి జగన్ సిద్ధమయ్యారు. అప్పటికీ మిలీనియం టవర్స్ ను ఖాళీ చేశారు. చాలా వరకూ ఆఫీసులు చూసుకున్నారు. కానీ మూడు రాజధానుల బిల్లు అసెంబ్లీలో పాస్ అయినా మండలిలో సెలక్ట్ కమిటీకి వెళ్లడంతో సమస్య వచ్చింది. తర్వాత కోర్టులో పిటిషన్లు పడ్డాయి. ఓ వైపు అమరావతి రైతుల ఉద్యమం.. మరో వైపు కోర్టులో వాదలు.. ఇలా కాలం గడిచిపోయింది. చివరికి హైకోర్టు రిట్ ఆఫ్ మాండమస్ ప్రకటించి.. రాజధానిని మార్చే అధికారం లేదని తేల్చేసింది. దాంతో చట్ట పరంగా విశాఖకు వెళ్లడానికి అవకాశం లేకుండా పోయింది. అయితే రాజధాని అనే పేరు లేకుండా.. విశాఖలో క్యాంప్ ఆఫీస్ ప్రారంభించడానికి సీఎం జగన్ చాలా కాలంగా ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వస్తున్నాయి. ఎన్నికలకు ముందు ఈ మూడు రాజధానుల ఇష్యూను రగిలించి..సెంటిమెంట్ గా రాజకీయాల్లో పోరాడాలనుకున్నారు. అయితే చివరికి డిసెంబర్ ప్రయత్నాలూ విఫలమయ్యాయి. మూడు రకాల కేసులు ప్రస్తుతం రాజధాని అంశంలో జగన్ నిర్ణయం తీసుకోలేకపోవడానికి కారణం అవుతున్నాయి. రాజధాని విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును.. ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ నెల్లో విచారణ జరగాల్సి ఉంది. విచారణ ఎంత కాలం ఉంటుందో చెప్పడం కష్టం. ఆ కేసు ఇప్పుడల్లా తేలదు. అందుకే ఉత్తరాంధ్ర అభివృద్ధి సమీక్ష పేరిట తన క్యాంప్ ఆఫీస్ మార్చాలనుకున్నారు. కానీ కోర్టులో కేసులు పడ్డాయి. ఇప్పుడు ఆ పిటిషన్లు తేలే వరకూ తరలించేది లేదని కోర్టుకు అఫిడవిట్ సమర్పించారు. అదే సమయంలో కనీసం ముఖ్యమంత్రి అయినా క్యాంప్ ఆఫీస్ మార్చుకోవడానికి ప్రయత్నించినా సాధ్యం కాదు. రుషికొండపై కట్టిన విలాసవంతమైన భవనం .. అక్రమ నిర్మాణం అని.. పర్యావరణ అనుమతులు ఉల్లంఘించారని కోర్టులో కేసు నడుస్తోంది. అనుమతించిన దాని కన్నా ఎక్కువే తవ్వేశామని ప్రభుత్వమే ఒప్పుకుంది. అంటే అక్కడ ఖచ్చితంగా నిబంధనల ఉల్లంఘన జరిగింది. నిపుణుల కమిటీ నివేదిక ఇవ్వనుంది. ఆ తర్వాత కోర్టు నిర్ణయంను బట్టి .. విశాఖకు వెళ్లేందుకు ఆలోచించాల్సి ఉంటుంది. ఐఏఎస్ అధికారులుకూడా..నేరుగా కాకుండా దొడ్డి దోవన విశాఖకు రావడానికి ఆసక్తి చూపించడం లేదన్న ప్రాచరం జరుగుతోంది. విశాఖకు వెళ్లాలంటే వర్క్ రీ లోకేషన్ ఆర్డర్స్ ఇవ్వాలని లేకపోతే తాము రాలేమని సీనియర్ అధికారులు సీఎస్ కు చెబుతున్నారు. అలా ఆర్డర్స్ ఇస్తే కోర్టు ధిక్కరణ అవుతుంది. అందుకే నోట మాట ద్వారా ఉత్తరాంధ్ర సమీక్షలకు వెళదామని సీఎస్ చెబుతున్నారు. కానీ దీన్ని అధికారులు అంగీకరించడం లేదన్న ప్రచారం సచివాలయంలో జరుగుతోంది. అన్ని ఆటంకాలు ఎదురవుతూండటంతో.. విశాఖ తరలింపు అంశాన్ని ప్రస్తుతానికి పక్కన పెట్టినట్లేనని చెబుతున్నారు. ఏపీలో ఇప్పటికే ఎన్నికల హడావుడి ప్రారంభమయింది. ఇప్పుడు విశాఖ రాజధాని పేరుతో హడావుడి చేస్తే ఇటు కోస్తాలో అటు రాయలసీమలోనూ వ్యతిరేకత పెరుగుతుంది. అదే సమయంలో విశాఖ రాజధాని అంశంపై ప్రజల్లో సెంటిమెంట్ అసలు లేదు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ ఓడిపోతే రాజధాని రాదని మంత్రి ధర్మాన లాంటి వాళ్లు అదే పనిగా చెప్పినా ఎవరూ పట్టించుకోలేదు. గంటా శ్రీనివాస్, బీజేపీ నేత మాధవ్ వంటి వారు.. విశాఖను ప్రశాంతంగా ఉండనిస్తే చాలని.. ఎలాంటి రాజధాని వద్దని ప్రజలు కోరుకుంటున్నారని బహిరంగంగానే చెబుతున్నారు. దీంతో విశాఖలో సెంటిమెంట్ లేకపోగా.. మిగతా రెండు చోట్ల వ్యతిరేకత తెచ్చుకుంటే. ఓడిపోవడానికే మూడు రాజధానుల రాజకీయాన్ని చేసినట్లు ఉంటుందన్న ఆందోళన వైసీపీలో ఉంది. ఇక సీఎం జగన్ ఎన్నికలపైనే దృష్టి పెడతారని. రాజధాని రాజకీయాలు చేయరని వైసీపీ వర్గాలు భావిస్తున్నాయి.


# మంగళగిరిపై జనసేనాని గురి




గుంటూరు, డిసెంబర్ 18, జనసేన అధినేత పవన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో రాజకీయాలపై ఫుల్ ఫోకస్ పెట్టారు. వైసీపీకి ఏ అవకాశం ఇవ్వకూడదని భావిస్తున్నారు. ఇప్పటికే వైసిపి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పార్టీ అభ్యర్థులను మార్చుతోంది. దీంతో పవన్ అలెర్ట్ అయ్యారు. తెలుగుదేశం పార్టీతో పొత్తు ప్రకటనకు సంబంధించి కార్యకలాపాలను ప్రారంభించారు. మంగళగిరి నియోజకవర్గాన్ని టార్గెట్ చేస్తూ వైసీపీ చేస్తున్న రాజకీయాన్ని తిప్పి కొట్టాలని భావిస్తున్నారు. పవన్ పై తరచూ వైసిపి ఒక ఆరోపణ చేస్తోంది. నిన్నటి తెలంగాణ ఎన్నికల వేళ ఏపీలో అసలు పవన్ కు ఓటు లేదని.. హైదరాబాదులో ఉంటూ చంద్రబాబు ప్రయోజనాల కోసం పవన్ పరితపిస్తున్నారంటూ విపరీత వ్యాఖ్యలు చేసింది. దీనికి కౌంటర్ ఇవ్వాలని పవన్ భావించారు. అందుకే తన ఓటును మంగళగిరి కి మార్చుకున్నారు. మంగళగిరి పరిధిలోని కొత్తగా ఇల్లు కట్టుకోవాలని చూస్తున్నారు. ఇప్పటికే జగన్ తాడేపల్లి లో, చంద్రబాబు ఉండవల్లి లో నివాసం ఉంటున్న సంగతి తెలిసిందే. దీంతో మరోసారి వైసీపీ నుంచి విమర్శలు రాకుండా పవన్ జాగ్రత్త పడ్డారు. ఓటుతో పాటు నివాసాన్ని సైతం మంగళగిరిలో ఏర్పాటు చేసుకుని ఆరోపణలకు చెక్ చెప్పాలని డిసైడ్ అయ్యారు.మంగళగిరి నియోజకవర్గ నుంచి లోకేష్ మరోసారి పోటీ చేసేందుకు సిద్ధపడుతున్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అదే సమయంలో వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికి హై కమాండ్ చెక్ చెప్పింది. టికెట్ ఇవ్వబోమని తేల్చడంతో ఆళ్ల పార్టీతో పాటు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. మంగళగిరిలో వైసీపీ వ్యూహాత్మకంగా బీసీ కార్డును తెరపైకి తెచ్చింది. బిసి సామాజిక వర్గానికి చెందిన గంజి చిరంజీవిని బరిలో దించనుంది. లోకేష్ ను ఎలాగైనా ఓడించాలని సీఎం జగన్ భావిస్తున్నారు. మంగళగిరిలో బీసీ సామాజిక వర్గం కూడా ఎక్కువ. మిత్ర ధర్మంగా పవన్ లోకేష్ ను గెలిపించుకునేందుకు తనవంతు ప్రయత్నంగా ఓటు మార్చుకున్నారు అన్న ప్రచారం జరుగుతోంది. మొత్తానికైతే వైసిపి ఆరోపణలతో పాటు లోకేష్ ను ఓడించేందుకు జరుగుతున్న ప్రయత్నాలకు చెక్ చెప్పేందుకుపవన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# జనసేన గూటికి బాలినేని

ఒంగోలు, డిసెంబర్ 18, సీఎం జగన్ బంధువుల్లో ఒకరైన ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి జనసేనానిగా మారుతున్నారా! అందులో భాగంగానే మొన్నటి రాత్రంతా ముఖ్య అనుచరులతో చర్చించినట్లు సమాచారం. తాజాగా శనివారం హైదరాబాద్‌లో ప్రాంతీయ సమన్వయ కర్త విజయసాయిరెడ్డితో భేటీ అయ్యారు. ఇద్దరి మధ్య జరిగిన చర్చలు ఓ కొలిక్కి వచ్చినట్టు లేదు. అందుకే బాలినేని జనసేనలో చేరి తిరిగి ఒంగోలు నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి సిద్ధమైనట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.ప్రకాశం జిల్లా కేంద్రమైన ఒంగోలు నియోజకవర్గం నుంచి బాలినేని తప్పుకోవడానికి ఏమాత్రం ఇష్టపడరు. ఇది అందరికీ తెలిసిన విషయమే. సీఎం జగన్ సర్వేల్లో బాలినేనికి వ్యతిరేక గాలి వీస్తున్నట్లు వచ్చింది. దీంతో ఆయన్ని కూడా పక్కన పెట్టి టీడీపీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్‌రావును దీటుగా ఎదుర్కొగల నేత కోసం పరిశీలించారు. చీరాల ఎమ్మెల్యే కరణం బలరాంను ఒంగోలు బరిలో దించాలనే ఆలోచనకు వచ్చారు. దీనికి బాలినేని సహకరించకపోవచ్చు. ఇలా నియోజకవర్గాన్ని నష్టపోవడం కన్నా ముందుగా బాలినేనితో చర్చించి ఆయన స్వతంత్రంగా పోటీ నుంచి తప్పుకుంటే పార్టీలో భవిష్యత్ ఉంటుందనే భరోసా ఇవ్వడానికి హైదరాబాద్‌లో ఎంపీ విజయసాయిరెడ్డి చర్చించినట్లు తెలుస్తోంది.విజయసాయిరెడ్డితో బాలినేని చర్చల సారాంశం బయటకు రాలేదు.



# పాపం.. తెలుగు తమ్ముళ్లు...

## ఆ నలుగురికి షాక్...

విజయవాడ, డిసెంబర్ 18, టిడిపి నుంచి వైసీపీలో చేరిన ఆ నలుగురికి టికెట్ దక్కడం లేదా? వైసీపీ హై కమాండ్ హ్యాండ్ ఇవ్వనుందా?తెలంగాణలో ఫలితాలతో ఈ నిర్ణయానికి వచ్చిందా? ఏపీ పొలిటికల్ వర్గాల్లో ఇదే చర్చ నడుస్తోంది. గత ఎన్నికల్లో టిడిపి ఎమ్మెల్యేలుగా గెలుపొందిన మద్దాలి గిరి, వల్లభనేని వంశీ మోహన్, కరణం బలరామకృష్ణ, వాసుపల్లి గణేష్ కుమార్ వైసీపీలోకి ఫిరాయించారు. మీకు సముచిత స్థానం కల్పిస్తాం.. మరోసారి టిక్కెట్లు ఇస్తాము అని.. ఆఫర్ ఇచ్చి మరీ తీసుకెళ్లారు. కానీ ఇప్పుడు ఏకంగా టిక్కెట్లు ఇచ్చేందుకు సుముఖత చూపలేదు. దీంతో వీరి పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది.రాష్ట్రవ్యాప్తంగా వైసిపి అభ్యర్థులను మార్చుతూ జగన్ కీలక నిర్ణయాలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే. తెలంగాణలో సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చకపోవడం వల్లే కేసీఆర్ ఓటమి చవిచూడాల్సి వచ్చిందని జగన్ భావిస్తున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నుంచి ఫిరాయించిన ఎమ్మెల్యేలు ఓడిపోవడానికి గుర్తించారు. అందుకే తాజా ఫార్ములాను అమలు చేస్తున్నారు. నియోజకవర్గాల్లో వ్యతిరేకత ఉన్న ఎమ్మెల్యేలను మార్చుతున్నారు. టిడిపి నుంచి వచ్చిన ఎమ్మెల్యేలను సైతం వివిధ కారణాలు చూపుతూ స్థానచలనం చేయడానికి సిద్ధపడుతున్నారు. అలా పక్కకు తప్పించే ఏర్పాట్లు చేస్తున్నారు.గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి చెందిన మద్దాలి గిరికి షాక్ ఇచ్చారు. ఆయనకు మాట మాత్రం గానైనా చెప్పకుండా మంత్రి విడుదల రజనీకి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జిగా ప్రకటించారు. దీంతో ఒక్కసారిగా మద్దాలి గిరి నీరుగారిపోయారు. టిడిపి నుంచి పిలిచి మరీ అవమానించారని బాధపడుతున్నారు. ఆర్యవైశ్య సంఘాలను అడ్డం పెట్టుకొని జగన్ పై ఒత్తిడి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. కానీ జగన్ వెనక్కి తగ్గే పరిస్థితులు కనిపించడం లేదు. దీంతో ఏం చేయాలో మద్దాలి గిరికి తోచడం లేదు. అటు తెలుగుదేశం పార్టీలోకి వెళ్లే ఛాన్స్ లేదు.గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ విషయంలో కూడా హై కమాండ్ ఒక ఆలోచనతో ఉన్నట్లు సమాచారం. ఎప్పటికీ ఆయనతో వైసీపీ కీలక నేతలు మాట్లాడినట్లు టాక్ నడుస్తోంది. కానీ ఆయనకు సైతం స్థానచలనం చూపించి పక్కకు తప్పించనున్నారు అన్న వార్త బయటకు వచ్చింది. ఈ మధ్యన మీడియాలో సైతం వంశీ ఎక్కడ కనిపించడం లేదు. ఆయన్ను ఎంపీగా పోటీ చేయిస్తారన్న ఒక టాక్ జరుగుతోంది. అంటే గన్నవరం నుంచి తప్పించడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం. దీనికి ఆయన ఒప్పుకుంటారా? లేదా? అన్నది చూడాలి. అయితే ప్రస్తుతం ఆయనకు ఆప్షన్ లేదు. టిడిపి, జనసేన డోర్లు ఏనాడో క్లోజ్ అయ్యాయి.కరణం బలరామకృష్ణను చీరాల నుంచి తప్పించి ఒంగోలు నుంచి పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది. గత ఎన్నికల్లో చీరాల నుంచి గెలిచిన బలరాం వైసీపీలోకి ఫిరాయించారు. ఆయనకు ఏమాత్రం సంబంధంలేని ఒంగోలు నుంచి పోటీ చేయించాలని చూడడం చూస్తుంటే.. పక్కకు తప్పించే ప్రయత్నమేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. వ్యాపార రీత్యా భయపెట్టి బలరాంను వైసీపీలో చేర్చుకున్నారు. చీరాల అసెంబ్లీ స్థానాన్ని కేటాయిస్తామని హామీ ఇచ్చారు. తీరా ఇప్పుడు హ్యాండ్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

# గోదావరి ఎమ్మెల్యేల్లో టెన్షన్... టెన్షన్...

రాజమండ్రి, డిసెంబర్ 18, వైసీపీలో టెన్షన్ కొనసాగుతోంది. అభ్యర్థుల మార్పునకు సంబంధించి రెండు జాబితా సోమవారం విడుదల కానుంది అని తెలియడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 11 మంది అభ్యర్థులను మార్చిన సంగతి తెలిసిందే. అందులో ముగ్గురు మంత్రులకు స్థానచలనం జరిగింది. చాలామంది ఎమ్మెల్యేలకు ప్లేస్ మారింది. కొందరికి టికెట్ దక్కలేదు. ఈ నేపథ్యంలో రెండో జాబితాలో ఎటువంటి సంచలనాలు బయటపడతాయోనని పార్టీలో ఒక రకమైన చర్చ నడుస్తోంది.ముఖ్యంగా ఉభయగోదావరి జిల్లాల విషయంలో హైకమాండ్ ప్రత్యేకంగా ఫోకస్ పెట్టినట్లు సమాచారం. ఓ ముగ్గురు ఎమ్మెల్యేలను పిలిచి మార్పు విషయం స్పష్టంగా చెప్పడంతో గోదావరి జిల్లాలో వాతావరణం వేడెక్కింది. మరికొందరి పేర్లు మార్చుతారని ప్రచారం జరగడంతో ఆయా నియోజకవర్గాల్లో ద్వితీయ శ్రేణి నాయకత్వం సమావేశం అయ్యింది. స్థానిక ఎమ్మెల్యేకు మద్దతుగా వారు మాట్లాడడం విశేషం. రాష్ట్రవ్యాప్తంగా అభ్యర్థుల మార్పు తప్పదన్న నియోజకవర్గాల్లో ఒక రకమైన చర్చ నడుస్తోంది. అస్పష్టత నెలకొంటోంది. ఎవరికి టిక్కెట్లు ఉంటాయో? ఉండవో? అని ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. నియోజకవర్గాల్లో రకరకాలైన పేర్లు తెరపైకి వస్తున్నాయి.కాకినాడ జిల్లా వైసీపీలో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. హై కమాండ్ నుంచి కొందరు వైసీపీ ఎమ్మెల్యేలకు పిలుపు వచ్చిందని ప్రచారం సాగడంతో మిగిలిన వారిలో టెన్షన్ పెరిగింది. ప్రధానంగా ఎమ్మెల్యేలు చంటిబాబు, ప్రసాద్, దొరబాబులకు పిలుపు వచ్చినట్లుగా చెబుతున్నారు. అయితే అటు జగ్గంపేటలో సైతం ద్వితీయ శ్రేణి నాయకత్వం సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. అక్కడ కూడా అభ్యర్థిని మార్చుతారని టాక్ నడుస్తోంది. కాకినాడ ఎంపీ వంగా గీతను పిఠాపురం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తారని చెబుతున్నారు. 2009లో ఆమె పిఆర్పి నుంచి గెలవడమే అందుకు కారణం. అక్కడ ఎమ్మెల్యేగా ఉన్న దొరబాబు ని ఎంపీగా స్థానచలనం కల్పిస్తారని తెలుస్తోంది.జగ్గంపేట టిక్కెట్ను మాజీ మంత్రి తోట నరసింహం కి ఇస్తారని టాక్ నడుస్తోంది. 2004, 2009 ఎన్నికల్లో ఆయన గెలిచారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా కూడా పని చేశారు. దీంతో అక్కడ మార్పు అనివార్యంగా కనిపిస్తోంది. అదే జరిగితే సిట్టింగ్ ఎమ్మెల్యే చంటిబాబు పరిస్థితి ఏంటి అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఆయనకు ప్రత్యామ్నాయ అవకాశం ఇస్తారా? లేకుంటే పక్కన పెడతారా అన్నది తెలియాల్సి ఉంది. ప్రత్తిపాడు అసెంబ్లీ సీటుకు సంబంధించి పర్వత ప్రసాద్ కు కూడా ఈసారి టికెట్ కష్టమేనని తెలుతోంది.

## శ్రీశైలానికి పోటెత్తిన భక్తులు

శ్రీశైలం,నంద్యాల జిల్లా శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయానికి భారీగా పెరిగిన భక్తుల రద్దీ సోమవారం కావడంతో భక్తుల రద్దీ భారీగా పెరిగింది క్షేత్రమంత భక్తజనంతో సందడి నెలకొంది భక్తులువేకువజామున నుండే పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవార్ల దర్శనార్థమై క్యూలైన్స్ లో దర్శన కంపార్టుమెంట్లలో బారులు తీరారు శ్రీ స్వామి అమ్మవారిదర్శనానికి సుమారు 5 గంటల సమయం పడుతుంది భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ క్యూలైన్లలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా శ్రీస్వామి అమ్మవార్లను దర్శించుకునేలా ఆలయ ఈవో పెద్దిరాజుఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు దర్శనార్థమై క్యూలై న్లు,కంపార్ట్మెంట్లలో ఉన్న భక్తులకు ఎప్పటికప్పుడు అల్పాహారం , అందిస్తున్నారు

## వినూత్నరీతిలో అంగన్వాడీ నిరసన

బాపట్ల,బాపట్ల జిల్లా సంతమాగులూరులో అంగన్వాడి కార్యకర్తలు వినూత్న రీతి లో నిరసన ప్రదర్శన చేపట్టారు.మండలంలోని ఏల్చూరు గ్రామంలో సీఎం జగన్మోహన్ రెడ్డి చిత్రపటం ఎదుట కూర్చొని భోరునవిలపిస్తూ..నిన్ను నమ్మి నీకు ఓటు వేసినందుకు నట్టేట ముంచి ఇబ్బందులకు గురి చేస్తావా అంటూ వారి నినాదాలు చేశారు.పాదయాత్రలో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరారు.

## మావోయిస్టుల కాల్పుల్లో ఏఎస్ఐ మృతి

బనగానపల్లె, కోవెలకుంట్ల మండలం వెలగటూరు గ్రామానికి చెందిన సుధాకర్ రెడ్డి సిఆర్పిఎఫ్ లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నారు.. ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో మావోయిస్టులు జరిపిన కాల్పుల్లో వీర మరణం పొందారు.సోమవారం స్వగ్రామమైన వెలగటూరులో లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.

## క్వార్ట్జ్ గ్రామంలో సోమిరెడ్డి గ్రామనిద్ర

నెల్లూరు,కెజిఫ్ ను తలపించే విధంగా మైన్స్ మాఫియా ఏదేచిగా రెచ్చిపోతుంది. కోర్టుల ఆర్డర్లను సైతం బెకారత్తు చేయకుండా అక్రమ మైనింగ్ చేస్తున్నారు. నెల్లూరు జిల్లా పొదలకూరు మండలం అనేక గ్రామాల్లోజరుగుతున్న అక్రమ క్వార్ట్జ్ మాఫియా పై మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గ్రామములోని నిద్రించి సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి స్వగ్రామం పక్కనే రోజుకి 2 నుండి 4 కోట్లరూపాయిల విలువచేసే క్వార్ట్జ్ స్టోన్ ను అక్రమింగా తరలిస్తున్నారని సోమిరెడ్డి ఆరోపించారు. ఎలాంటి భద్రతా చర్యలు చేపట్టకుండా బ్లాస్టింగ్ చేపట్టడంతో పరిసర ప్రాంతాల్లోనే గిరిజనులు భయభ్రాంతుల కుగురవుతున్నారన్నారు. కే జి ఎఫ్ ను తలపిస్తున్న కాకాణి గోవర్ధన్ ఫ్యాక్టరీ లో వైయస్ భారతీ రెడ్డి విజయ సాయి రెడ్డి పోను కోట్ల రూపాయలు సామంత రాజులు దోచుకుంటున్నా రనివిమర్శిం చారు. అక్రమ మైనిం గ్ ఆపే వరకు దీక్ష కొనసాగి స్తానన్నారు. సోమిరెడ్డి దీక్షకు మద్దతుగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టిడిపి అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి, టిడిపి నాయకులు మస్తాన్ యాదవ్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులుకార్యకర్తలు సోమిరెడ్డికి మద్దతు తెలిపారు.

## చిరు వ్యాపారులకు గుర్తింపు కార్డులు: చైర్ పర్సన్ మాబున్నిసా




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 18-సోమవారం పట్టణంలో చిన్న వ్యాపారుల సంక్షేమ సంఘం కార్యాలయంలో అధ్యక్షులు సత్య నారాయణ అధ్యక్షతనతో జరిగిన జిల్లా మహాసభ కు ముఖ్య అతిథులుగా నంద్యాల మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా మరియు చిరు వ్యాపారుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు ఆకుమల్ల రహీమ్ పాల్గొన్నారు చిరు వ్యాపారుల కు ప్రభుత్వ గుర్తింపు కార్డుల ను వారు పంపిణీ చేశారు .గౌరవ అధ్యక్షులు ఆకుమల్ల రహీమ్ మాట్లాడుతూ చిరు వ్యాపారులు ఆర్థికంగా,సామాజికంగా అభివృద్ధి సాధించడానికి చిరు వ్యాపారుల సమస్యలు తీర్చాలని రోజు వారి గేట్లను తీసేయాలని ,వడ్డీ రహిత లోన్లు మంజూరు చేయాలని , ఇండ్లు లేనివారికి ప్రభు త్వం చే ఇంటి స్థలాలు తో పాటు ఇండ్లు కట్టించి ఇవ్వాలని కోరారు .మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మబున్నిసా మాట్లాడుతూ చిరువ్యపారుల కోరికలు న్యాయమైనవేనని ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి గారి దృష్టికి మీ సమస్యలనుతీసుకెళ్ళి త్వరగా పూర్తి చేయడానికి ప్రయత్నిస్తానని అన్నారు.

## గ్రూప్ 2 విద్యార్థులకు ఉచితశిక్షణ.

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 18-. డిగ్రీ చదివిన బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థులకు ప్రభుత్వం నిర్వహించే గ్రూప్ 2 ప్రిలిమినరీ పరీక్షకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు నంద్యాల జిల్లా వెనుకబడిన సంక్షేమ అధికారి వెంకట లక్ష్మీ దేవమ్మ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. డిగ్రీ పూర్తి అయిన విద్యార్థులు అర్హులని తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు తమ బయోడేటా తో పాటు, రెండు ఫోటోలు, విద్య ,ఆదాయ ,కుల ధ్రువీకరణ పత్రాలను, బ్యాంకు పాస్ బుక్ ఆధార్ కార్డులను జతపరిచే ఈనెల 26వ తేదీ నాటికి స్వయంగా గాని పోస్ట్ ద్వారా గాని తమకు అందజేయాలన్నారు. ఏపీ బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయం, కల్లూరు ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా అబ్బాస్ నగర్ , కర్నూలు పిన్ కోడ్ 518002 చిరునామాకు పంపించాలన్నారు. 45 రోజులపాటు ఉచిత శిక్షణ ఉంటుందని, స్టడీ మెటీరియల్ కూడా ఉచితంగా ఇస్తామని తెలిపారు. డిగ్రీలో మెరిట్ ఆధారంగా శిక్షణకు ఎంపిక చేస్తామన్నారు. వివరాలకు తమ కార్యాలయం ఫోన్ నెంబర్ 08518236076 కు సంప్రదించాలన్నారు.

## స్పందన విజ్ఞప్తులను పరిష్కరించండి

### జిల్లా రెవెన్యూ అధికారి బి.పుల్లయ్య



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 18 - స్పందన సమస్యల వేగవంత పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా రెవిన్యూ అధికారి బి.పుల్లయ్య జిల్లా అధికారులను సూచించారు.సోమవారం కలెక్టరేట్లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జిల్లాలోని వివిధ నలమూలల నుండి వచ్చిన అర్జీదారుల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి బి.పుల్లయ్య మాట్లాడుతూ . జగనన్నకు చెబుదాం - స్పందన ఈకేవైసీ పై శాఖల వారీగా వారం వారం సమీక్ష నిర్వహిస్తామన్నారు. ప్రజా ఫిర్యాదులపై సంబంధిత అధికారులు పూర్తిస్థాయి దృష్టి సారించి నిర్ణీత కాల వ్యవధిలోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఏ ఒక్క దరఖాస్తు బియాండ్ ఎస్ఎల్ఎ లోకి వెళ్లకుండా క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో 205 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా రెవెన్యూ అధికారికి అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

# అగ్రిగోల్డ్ వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### సీపీఐ జిల్లా నాయకుల డిమాండ్




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 18-రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గత ఎన్నికలలో అగ్రిగోల్డ్ బాధితులకు డిపాజిట్ డబ్బులను ఇప్పిస్తాను అని ఇచ్చిన హామీని వెంటనే అమలుపరచాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూనెపల్లె బ్రిడ్జి నుండి ర్యాలీగా బయలుదేరి కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా నిర్వహించారు. అనంతరం డిమాండ్ తో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ కార్యాలయంలోని స్పందన కార్యక్రమంలో డి ఆర్ ఓ పుల్లయ్య గారికి వినతి పత్రాన్ని అందజేశారు . ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ కస్టమర్స్అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి.ఎస్ బాబా ఫక్రుద్దీన్. అసోసియేషన్ కార్యదర్శి ఎస్ రూబీన్. సిపిఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాద్ సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి జి సోమన్న సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఆర్ సామేలు.చెన్నయ్య. ఇన్సాప్ రాష్ట్ర సమితి సభ్యుడు జిలాని భాష. సిపిఐ నాయకులు దానము. మౌలా. పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాదిమంది ప్రజలు రోజు నెల వారి చొప్పున అగ్రిగోల్డ్ కంపెనీకి డిపాజిట్ రూపంలో డబ్బులు కట్టారని కంపెనీ యాజమాన్యం ఆ డబ్బులతో భూములు ఇతర ఫ్యాక్టరీలో పెట్టుకుని డిపాజిట్ దారులకు డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందిలకు గురి చేస్తుండగా సిపిఐ పార్టీ వారి అండగా నిలబడి పోరాటాలు నిర్వహిస్తున్న సందర్భంలో అప్పటి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి నేను అధికారం వచ్చిన వారం రోజుల్లోనే అగ్రిగోల్డ్ బాధితులకు అండగా నిలబడి డిపార్ట్ చేసిన 11 83 కోట్ల రూపాయలు వడ్డీతో సహా అందరికీ పూర్తి న్యాయం చేస్తానని మరణించిన కుటుంబానికి 10 లక్షల ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదని అన్నారు.

# త్రాగునీరుముక్యమా.. తాళాలు పగల గొట్టడం ముఖ్యమా...?



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- డిసెంబర్18 అంగనవాడి వర్కర్లు ఆయాలు గత ఏడు రోజులుగా సమ్మె చేస్తున్న విషయం యావత్ రాష్ట్రానికె తెలుసు సమ్మెలో భాగంగా అంగనవాడి సెంటర్లకు తాళాలు వేసి వారు నిరసన తెలియజేయడం జరుగుతుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం వారిని చర్చలకు ఆహ్వానించకుండా మీరు ఎన్ని రోజులైనా చేసుకోండి మాకు అభ్యంతరం లేదు మీ డిమాండ్లతో మాకు సంబంధం లేదు అన్నట్లు వ్యవహరిస్తుంది. ఇందులో భాగంగా వారు సమ్మెను ఉధృతం చేశారు అయితే ప్రభుత్వం మాత్రం ఏమాత్రం తగ్గడం లేదు ఇక విషయంలోకి వెళ్తే మండల పరిధిలోని వెంకటాపురం గ్రామ సచివాలయ పరిధిలో గల వి బొంతిరాళ్ళ, వెంకటాపురం, అబ్బిరెడ్డిపల్లి గ్రామాలలో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బంది అంగన్వాడీ కేంద్రాల తాళాలను తొలగించడానికి వెళ్లిన సిబ్బందిని బొంతిరాళ్ళ గ్రామస్తులు అంగన్వాడీ ప్రీ స్కూల్ పిల్లల తల్లిదండ్రులు తీవ్రంగా ఖండించారు. గ్రామంలో త్రాగునీటి సమస్య అధికంగా ఉందని ఎన్నిసార్లు అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోని అధికారులు అంగన్వాడీలు సమ్మె చేస్తున్నారంటే తాళాలు పగలకొట్టేందుకు రావడం చాలా దురదృష్టకరమని వారన్నారు. తాళాలు పగలగొట్టడంలో ఉన్నంత అత్యుత్సాహం తాగే నీరు అందించడంలో ఉంటే బాగుంటుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు వేసవికాలం రాకమునుపే తాగునీటి సమస్య మొదలైంది సమస్య పరిష్కరించకపోతే గ్రామస్తులంతా కలిసి సచివాలయాలకు తాళాలు వేయాల్సి వస్తుందన్నారు. డిమాండ్స్ నెరవేర్చుకోవడం కోసం సమ్మె చేసే హక్కు వారికి ఉంది సమ్మెను పరిష్కరించే విధంగా ఉండాలే కాని సమ్మె చేసేవారు ఏదో దోపిడీ చేసినట్లు సెంటర్ల తాళాలు పగలగొట్టి పంచనామా నిర్వహించడం ఎంత వరకు సమంజసం పంచనామ నిర్వహించడం అంటే హత్యలు,దోపిడీలు, యాక్సిడెంట్ జరిగిన సందర్భాల్లో పంచనామా చేస్తారే గాని ఇలా పట్టపగలే తాళాలు పగలగొట్టి పంచనామా చేయడం చాలా హాస్యాస్పదంగా ఉందని వారన్నారు. ఈ సందర్భంగా ప్రీ స్కూల్ పిల్లల తల్లిదండ్రులు మాట్లాడుతూ టీచర్, ఆయా లేకుండా స్కూల్ తెరిచినంతమాత్రాన పిల్లలను పంపడానికి మేము ఇష్టంగా లేము పిల్లల మంచి చెడ్డల బాధ్యత ఎవరు తీసుకుంటారు. సచివాలయ ఉద్యోగస్తులు సచివాలయాలకు రావడానికి 11:00 అవుతుంది ఇక వారెప్పుడు మా పిల్లలను చూసుకుంటారు మేము ఉదయాన్నే పొలాలకు వెళ్లే వాళ్ళం ఏది ఏమైనా టీచర్,ఆయ వచ్చేంతవరకు మా పిల్లలను పంపము అని ప్రజలు నిర్మోహమాటంగా చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ రాజేశ్వరరావు, విఆర్ఓ మాధవ స్వామి, మహిళా పోలీస్ భూలక్ష్మి, ఆర్.బి.కె వెంకటరాముడు, వాలంటీర్లు మల్లేశ్వరి, కృష్ణవేణి,గ్రామస్తులుతలారి తిమ్మరాజు, గోతం సుదర్శన్, వలసల మధు, ఈతకాయల మనోహర్, కూర్మి జయచంద్రుడు, భీమరాజు మరియు ప్రీస్కూల్ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# పోలీసు స్పందన 83 ఫిర్యాదులు : జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్





విభారె న్యూస్ కర్నూలు మా ప్రతినిధి డిసెంబర్ 18- , కోత్తపేటలోని టు టౌన్ పోలీసుస్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ గారి క్యాంపు కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ టి. సర్కార్ గారు సోమవారంస్పందనకార్యక్రమం నిర్వహించారు.స్పందన కార్యక్రమానికి మొత్తం 83 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు .వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని .నా యొక్క బ్యాంకు ఖాతాలో నా పిల్లల చదువుకోసం ఉంచుకున్న రూ. 60 వేల రూపాయలలో రూ. 20 వేలు గుర్తు తెలియని వ్యక్తులు తీసుకున్నారని కర్నూలు మండలం, జి. శింగవరం గ్రామానికి చెందిన లక్ష్మీదేవి ఫిర్యాదు చేశారు..స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్బంగా కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ టి. సర్కార్ గారు హామీ ఇచ్చారు.ఈ స్పందన కార్యక్రమంలో డిఎస్పీ శ్రీనివాసులు, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, సిఐలు పాల్గొన్నారు.

# న్యాయవాదుల దీక్షకు సంఘీభావం తెలిపిన గౌతమ్ రెడ్డి

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- డిసెంబర్ 18 డోన్ పట్టణంలో కోర్టు దగ్గర జీవో నెం 512ను రద్దు చేయాలని న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహారదీక్షకు సంఘీభావం తెలిపినడోన్పట్టణటిడిపిఅధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, డోన్ నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ రెడ్డి, నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, డోన్మండలంటిడిపిబీసీసెల్అధ్యక్షులు రామాంజనేయు లు, కమిటీ నాయకులు బబ్లూ యాదవ్, ఐటిడిపి మండలం అధ్యక్షులు రంగస్వామి తదితరులు.



## ప్రతి పేదవారికి 25 లక్షల వరకు ఉచిత వైద్యం



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 18- ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదవారు ఆరోగ్యం కోసం అప్పులు చేయకూడదనే సంకల్పంతో 25 లక్షల వరకు ఉచిత వైద్యం ఆరోగ్య శ్రీ కార్డులను పంపిణీ కి శ్రీకారం చుట్టారు. నంద్యాల మున్సిపల్ కార్యాలయం లోని విడియో కాన్ఫరెన్స్ హాల్లో తాడేపల్లెలోని సీఎం క్యాంపు కార్యాలయం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కొత్త కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని వర్చువల్ ద్వారా అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్. హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకి రెడ్డి వీక్షించారు. వారు మాట్లాడుతూ వైద్య, ఆరోగ్య రంగంలో గణనీయమైన మార్పులకు నాంది పలుకుతూ ఆంధ్రప్రదేశ్లో ఆరోగ్యశ్రీ అమలును పెంపొందించేందుకు బడుగు బలహీన వర్గాల ఆరోగ్యం పట్ల సీఎంజగన్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా రూ. 25 లక్షల వరకుఉచిత వైద్య సదుపాయాలను అందిస్తున్నారని తెలిపారు అందరికి సులభంగా వాడుకునేందుకు,మరింతమందికి లబ్ధి చేకూర్చేందుకుఆరోగ్యశ్రీయాప్ఇప్పుడుప్లేస్టోర్లో అందుబాటులో ఉందని అన్నారు .కొత్త ఫీచర్లతో కూడిన స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ పురోగతిలో ఉన్నందున, పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన కార్పొరేట్ ఆరోగ్య సంరక్షణను అందించడానికి ప్రభుత్వం చురుకుగా పని చేస్తోందని అన్నారు. క్యూర్ కోడ్తో కూడిన ఈ కార్డ్లు, లబ్ధిదారుని ఫోటో,కుటుంబ యజమాని పేరు, ఫోన్ నంబర్, కుటుంబ సభ్యుల వివరాలు, ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్లో పొందుపరిచిన ఆరోగ్య సమాచారం, ప్రతి ఒక్కటి ప్రత్యేకమైన ఐడీ తో కూడినవివరాలుపొందుపరచి ఉంటాయని తెలిపారు

## ప్రజల విశ్వాసం కోల్పోతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు : కే బాబురావు



విభారె న్యూస్ కర్నూలు డిసెంబర్ 18 ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయలేక రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు కేంద్రంలో నరేంద్ర మోడీ గారు ప్రజల విశ్వాసం కోల్పోయారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కే బాబు రావు గారు విమర్శించారు. సోమవారం కర్నూలు జిల్లా ఆదోని నందలి కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో ఆదోని నియోజకవర్గ ఇంచార్జ్ నీలకంటప్ప గారి అధ్యక్షతన జరిగిన పాత్రికేయుల సమావేశంలో బాబురావు గారు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రజలకు మేలు చేసింది ఏమీ లేదని ఉత్తర భారతదేశం కన్నా దక్షిణ భారతదేశాన్ని పూర్తిగా వివక్షకు గురి చేస్తూ అభివృద్ధికి నోచుకోని విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాల వల్లే దక్షిణ భారత దేశంలో కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ప్రభుత్వాలు ఏర్పాటయ్యాయని భవిష్యత్తులో కూడా ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయకేతనం ఎగరవేస్తుందని ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలు కేవలం ఇద్దరు వ్యక్తులకే దారాదత్తం చేసి దేశ ప్రజలకు అన్యాయం చేస్తున్నాడని మండిపడ్డారు. ఉద్యోగ కల్పన చేస్తానని చెప్పి నిరుద్యోగులను మోసం చేశాడని రైతులు దేశ రాజధానిలో ఎన్నో రోజులు ధర్నా చేసి చలికి ప్రాణాలు కోల్పోయిన పట్టించుకోని ఈ దేశ ప్రధాని రైతు ద్రోహి అని జీఎస్టి రూపంలో పన్నులు వసూలు చేస్తూ బడ్జెట్ కేటాయింపుల్లో రాష్ట్రానికి కోస మెరుపుగ చెల్లించి రాష్ట్ర ప్రజల కష్టాన్ని దోచుకున్న ఈ కేంద్ర ప్రభుత్వానికి త్వరలో బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు పన్నుల భారంతో రాష్ట్ర ప్రజలను వేధిస్తున్నారని పథకాలు ప్రచారానికే తప్ప ఆచరణలో అమలు కావడం లేదని విదేశీ విద్య ఫీజు రియంబర్స్మెంట్ అంటున్నాడని కానీ పక్క రాష్ట్రంలో చదివే నిరుపేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వర్తించడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ నీలకంటప్ప గారు జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు బతుకన్న కోఆర్డినేషన్ మెంబర్ చిప్పగిరి లక్ష్మీనారాయణ మాజీ కౌన్సిలర్ దిలీప్ దోక యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతీరావు పార్టీ సీనియర్ నాయకులు సాయినాథ్ ఆదోని యువజన విభాగం అధ్యక్షుడు దేవి శెట్టి వీరేష్ మదిలేటి నిస్సార్ అహ్మద్ సుంకన్న రామన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**